# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి
- ముథోల్‌లో ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు



లోకేశ్వరం : బీఆర్ఎస్ పార్టీలో పెద్ద సంఖ్యలో చేరిన కార్యకర్తలు



ముథోల్ : ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ప్రచారానికి హాజరైన ప్రజలు

ముథోల్, నవంబర్, 23 : అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని విటోలి, గన్నోరా, బ్రహ్మణ్‌గాం, ఆష్టా, వడ్తాల్, చింతకుంటతో పాటు తదితర గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి, రైతు బాంధవుడని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పే వారిని ప్రజలు నమ్మవద్దని చెప్పారు. మతాల పేరు చెప్పి ప్రజల్లో చిచ్చుపెడు తున్న వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సూచిం చారు. ప్రజలు ఆయా గ్రామాల్లో ఘన స్వాగతం పలికారు. ఓటు కారు గుర్తుకు తనను గెలిపించాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, బ్రహ్మణ్ గాం సర్పంచ్ రాంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మగ్దుమ్, ముథోల్ మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, ముథోల్ ఎంపీటీసీ సరళ శ్రీనివాస్ గౌడ్, సాయి పటేల్, పోశెట్టి, సమీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

### కార్యకర్తలను కాపాడుకుంటాం

బైంసా, నవంబర్ 23 : ప్రతి కార్యకర్తనూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కాలోనికి చెందిన చౌండి రాజేశ్వర్‌తో పాటు పలువురు 50 మంది వరకు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ జడ్పీటీసీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విలాస్ గాదేవార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, తోట రాము, ఎగ్గాం సంజీవ్ రెడ్డి, ప్రసాద్, సంజీవ్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు. అలాగే సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ నాయకులు డా. కిరణ్ కొమ్రెవార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాహుల్ నగర్ కు చెందిన 50 మంది యువకులు పార్టీలో చేరారు.

### బీఆర్ఎస్‌లో చేరిన గ్రామస్తులు

భైంసాటౌన్, నవంబర్, 23: మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన 60 మంది బుధవారం రాత్రి ఎమ్మెల్యే తమ్ముడు, మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి సమక్షంలో ఖత్‌గాంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ బీ. రాజు, బీఆర్ఎస్ నాయకులు భూమేశ్, వెంకట్ రెడ్డి, సర్పంచ్‌లు ప్రసాద్ పటేల్, బొబ్బిలి శ్రీని వాస్, ముత్యం, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల సం ఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, మధుసుదన్ రెడ్డి, మేరాజ్, రాజేందర్, ముత్యం రెడ్డి, పోతన్న, ఎంపీటీసీ మాణిక్, తదితరులు పాల్గొన్నారు.

### లోకేశ్వరంలో..

లోకేశ్వరం, నవంబర్, 23 : మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, స్థానిక సర్పంచ్ ధార్వాడి కపిల్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, బండి ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, రాజు, లక్ష్మణ్, భోజారెడ్డి, శంకర్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ధర్మోరాలో..

లోకేశ్వరం, నవంబర్, 23 : ధర్మోరాలో వైస్ ఎంపీపీ మామిడినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు రమేశ్ గౌడ్, మగ్గిడి భోజారెడ్డి, బండి ప్రశాంత్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### బాసరలో..

బాసర, నవంబర్ 23 : బాసరలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి విఠల్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు.

### పల్సిలో..

కుభీర్, నవంబర్ 23 : పల్సి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రాజన్న, నిమ్మ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రవీణ్, రాములు, సూర్యవంశీ భోజరాం, పాల్గొన్నారు.

### కుంటాలలో..


కుంటాల, నవంబర్, 23 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.



పెంబి : రాయదారిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్



ఖానాపూర్‌టౌన్ : ఎమ్మెల్సీ దండె విఠల్‌ను సన్మానిస్తున్న మాల సంఘం నాయకులు



కడెం : జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కన్నాపూర్ నాయకులు

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

పెంబి, నవంబర్ 23 : ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని పెంబి, మందపల్లి, తాటిగూడ, లోతొర్యతండా, అంకెనా, రాయ దారి, పోచంపల్లి, కర్ణంలోద్ది, కొరకంటి, పస్పుల, హరి చంద్‌తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. మండల కేంద్రంలో మహిళలు ఘనం గా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఖానాపూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకున్నారని పేర్కొన్నారు. బీజేపీ నాయకుడు సాంబశివ్ బీఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, జడ్పీటీసీ జానుబాయి, ఎంపీపీ భుక్యా కవిత, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాకాల రాంచందర్, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, నరేశ్, జాదవ్ కల్పనా, తానాజీ, సుధాకర్, సూర్య భాను, ఎంపీటీసీ రామారావు, నాయకులు భూక్యా గోవింద్, రవీందర్, రూప్‌సింగ్, మోహన్ రెడ్డి, కొడకండి నర్సయ్య, బోరే రమేశ్, గోధురి సరోజ, మహేం దర్, రాజేందర్ పాల్గొన్నారు.

### జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి..

ఖానాపూర్ టౌన్, నవంబర్ 23 : ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. గురువారం ఖానాపూర్‌లోని పలు కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి జాన్సన్ నాయక్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

కడెం, నవంబర్ 23 : మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. కన్నాపూర్ పంచాయతీ చిన్నక్యాంపుకు చెందిన దాదాపు 50 మంది పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, నాయకులు జాడి నర్సయ్య, లింగంపెల్లి రాం కిశోర్, నల్వాల రంజిత్, కోటయ్య, కొంర య్య, లక్ష్మణ్, కాశిపాక శ్రీనివాస్, నగేశ్, పీసరి రవి, శంకర్, కాశిపాక శ్యామ్, నక్క ప్రశాంత్, బిరుదుల శ్యామ్యూల్, భూమన్న, వెంకటి, తది తదితరులున్నారు. చిన్న బెల్లాల్ పరిధిలోని పెర్కపల్లికి చెందిన పలువురు నాయకులు స్థానిక ఎంపీటీసీ సుద్దాల లక్ష్మి, వార్డు సభ్యుడు సుద్దాల జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కడెం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి అధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వా నించారు. కడెం టౌన్ అధ్యక్షుడు కాంపెల్లి రవి, అంతర్పుల సన్నీ, బాలు పాల్గొన్నారు. పెద్దబెల్లాల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే ఈ నెల 26న ఖానాపూర్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు తరలిరావాలని కోరారు. సర్పంచ్ రమాదేవి, బీఆర్ఎస్ నాయకులు సురేందర్, రాజేందర్, సంగెపు రాజు, అంతర్పుల సన్నీ, బత్తుల బాలరాజ్, పాకనాటి శేఖర్, తాటి కొండ వెంకటేశ్, రాజు, కోల రాజేశ్వర్, కొత్తకొండ శశాంక్ గౌడ్, ఎండపెల్లి వెంకటేశ్, శ్రావణ్, తుప్ప ప్రశాంత్, బొర్లకుంట శ్రీనివాస్, ఎండపెల్లి సాయి, ఆర్ల రాజేశ్వరి, కరుణ, నుస్రత్ పాల్గొన్నారు.

### ఖానాపూర్ ప్రచారంలో..

ఖానాపూర్, నవంబర్ 23 : పట్టణంలోని 3, 4 వార్డుల్లోని అంబేద్కర్‌నగర్, శ్రీరాంనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సబ్బండ వర్గాల సంక్షేమానికి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్య ర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్రె గంగా ధర్, నాయకులు జన్నారపు శంకర్, శంకర్, ప్రణీత్, తిరుపతి బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

### మున్యాలలో..

దస్తురాబాద్, నవంబర్ 23 : మున్యాల తండా, తదితర గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి శ్రీశైలం యాదవ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్

భైంసా, నవంబర్ 23 : కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ చక్కని వేదిక అని భైంసా న్యాయమూర్తి దేవేంద్రబాబు పేర్కొ న్నారు. గురువారం భైంసా కోర్టులో పోలీసులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలీసులు తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన

భైంసా, నవంబర్, 23 : భైంసాలోని ఆర్టీసీ డిపోలో గురువారం ఉద్యోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ అమృత మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉద్యోగులకు బీపీ, షుగర్ టెస్టులను నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్యాన్ని మానిటర్ చేస్తుంటామని చెప్పారు. అందులో భాగంగానే ప్రతీ డిపోకు ఇద్దరు హెల్త్ వలంటీర్లను నియమించామన్నారు. ఉద్యోగులు క్రమశిక్షణ పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ట్రాఫిక్ సూపర్ వైజర్ కేశవ్ రెడ్డి, ఎంఏ హఖ్, హెల్త్ వలంటీర్ అంబాదాస్ పాల్గొన్నారు.